12 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 76 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ప్రభుత్వం ఏదైనా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుంది

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 11:**
ప్రభుత్వం ఏదైనా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ అన్నారు ఇందులో భాగంగానే

## సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

- ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు



**హైదరాబాద్,ఆగస్టు11( వెలుతురు):**
సిఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు

## ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు11( వెలుతురు):**
ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు-ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ

## లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం

- ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,ఆగస్టు11( వెలుతురు):**
కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను (నం.2) బిల్లు-

# పార్లమెంట్‌లో అదే రభస

- బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు
- ఉభయ సభలు వాయిదా
- అనుమానాల నివృత్తిపై భేటీకి ఇసి సమ్మతి




**న్యూఢిల్లీ,ఆగస్టు11( వెలుతురు):**
ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే

## హైడ్రా మార్షల్స్ జీతాలు తగ్గవు

- ముున్ముందు మరింత పెరుగుతాయి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ




**హైదరాబాద్,ఆగస్టు11( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్

## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

- బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ



**హైదరాబాద్, ఆగస్టు11( వెలుతురు):**
తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు.

## పాక్ ఆర్మీచీఫ్ అణు ప్రేలాపనలు

- పాక్ కుతంత్రాలను ప్రపంచం గమనిస్తోంది
- తిప్పి కొట్టిన భారత విదేశాంగ శాఖ



**న్యూఢిల్లీ,ఆగస్టు11( వెలుతురు):**
అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడి క్రమంలో ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర



## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

**హైదరాబాద్,ఆగస్టు11( వెలుతురు):**
సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ

# సైబర్ మోసాలపై కేంద్రం స్పెషల్ ఫోకస్

- సైబర్ నేరగాళ్ల సిమ్ కార్డులను తక్షణమే బ్లాక్ చేసేలా ఎస్పీలకు వెసులుబాటు
- అనుమానితుల లోకేషన్లు, బ్యాంకింగ్, టెలికాం వివరాలను తక్షణమే అన్ని పోలీస్ స్టేషన్లకు పంపేలా చర్యలు
- దేశవ్యాప్తంగా సైబర్ క్రైంపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సన్నాహాలు
- సైబర్ మోసలపై తెలంగాణ నుండి సమావేశాలు ప్రారంభమవుతుంది
- అతి త్వరలోనే రాష్ట్రంలో ఒక రోజంతా సెమినార్ నిర్వహణ
- సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షా





**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 11:**
సైబర్ నేరాలకు పాల్పడే నిందితుల సిమ్ కార్డులను తక్షణమే బ్లాక్ చేసే సదుపాయాలను జిల్లా ఎస్పీలకు కల్పించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. దీంతోపాటు నేర అనుమానితుల ఖచ్చితమైన లోకేషన్లను, బ్యాంకింగ్ మరియు టెలికాం సోర్స్ ల వివరాలను దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు అందించేందుకు తగిన చర్యలు తీసుకోనుంది. దీంతోపాటు సైబర్ మోసాలు రోజురోజుకూ ఎక్కువైతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని నిర్ణయించింది. అందులో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని ఆ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు అతి త్వరలోనే తెలంగాణలో ఒకరోజు ఈ అంశంపై సెమినార్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. సోమవారం రోజున న్యూఢిల్లీలోని తన కార్యాలయంలో బండి సంజయ్ కుమార్


## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

- అప్రమత్తం అయిన సహాయక బృందాలు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక



## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

- అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు




**అమరావతి,ఆగస్టు11( వెలుతురు):**
ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు.


## టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

- డ్రోన్ టెక్నాలజీతో అంటు వ్యాధుల నివారణ
- అవేర్ 2 ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

## సరకు రవాణాకు లాజిస్టిక్ కార్పోరేషన్ ఏర్పాటు

- కార్పోరేషన్ ద్వారానే అన్ని మార్గాల సరకు రవాణ
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,ఆగస్టు11( వెలుతురు):**
టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించి అసాంఘిక కార్యకలాపాలను అణచివేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, జీరో మలేరియా లక్ష్యంతో ముందుకు సాగాలని ఆదేశించారు. డ్రోన్ల సాయంతో హాట్ స్పాట్‌లను గుర్తించి, వెంటనే కంటామినేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణతో రౌడీ షీటర్లలో భయాందోళన కలిగించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలోని ఆర్టీజిఎస్‌ను సందర్శించి 'అవేర్ 2.0'ను ప్రారంభించారు. అవేర్ డాష్‌బోర్డ్ ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ



(మొదటి పేజీ తరువాయి..)

## సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పుర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

## లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం

2025ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఈ బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపించింది. కమిటీ- ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. దానికి అనుగుణంగా నవీకరించి మరోసారి లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. అదేవిధంగా టాక్సేషన్ చట్టాల (సవరణ) బిల్లునూ ప్రవేశపెట్టింది. సెలెక్ట్ కమిటీ- సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

## పాక్ ఆర్మీచీఫ్ అణు ప్రేలాపనలు

విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధా లపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర ముఠాలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం అని విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా.. వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాక్‌లోప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంతో పాటు- ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఎ÷-లోరిడాలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్.. భారత్‌పై మరోసారి నోరుపారేసు కున్నారు. తమది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో న్యూఢిల్లీ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే.. తమతో పాటు- సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ ప్రేలాపనలు చేశారు. కాగా.. మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అగ్రరాజ్యంలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే తమతో పాటు సగం ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తామంటూ తన అధికారిక పర్యటనలో ప్రకటించటం ప్రకంపనలు సృష్టిస్తోంది. విచక్షణ లేకుండా నోటికి వచ్చినట్లు- వ్యాఖ్యలు చేయటం ప్రపంచ భద్రతకు ముప్పని మునీర్ వ్యాఖ్యలను మాజీ భారత ఆర్మీ మేజర్ జనరల్ జిడి బక్షి ఖండించారు . పిచ్చెక్కిన మునీర్ అణుదాడి చేస్తామంటూ బెదిరించటాన్ని బక్షి కొట్టిపడేశారు. అలాగే సింధు నదిపై నిర్మించే డ్యామ్ మిసైళ్లతో కూల్చేస్తామంటూ డప్పాలు బాదటం ఆయనను మరోసారి నవ్వులపాలు చేస్తోంది. ఇటీవల మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ మిస్సేళ్లను భారత భద్రతా వ్యవస్థలు కూల్చేసిన విషయాన్ని మునీర్ మర్చిపోయారని అన్నారు బక్షి. సిందూర్ సమయంలో పాక్ మూడు బ్యాలెస్టిక్ మిస్సేళ్లను ప్రయోగించగా 100 శాతం వాటిని భారత్ అడ్డుకుందని అన్నారు. అలాగే పాక్ పంపిన వెయ్యి డ్రోన్లలో 90 శాతం నిరోధించబడ్డాయని బక్షి చెప్పారు. 3వ అణు యుగంలో ఇంటిగ్రే-టె-డ్ ఆఉ వ్యవస్థల పూర్తి సామర్థ్యం పాకిస్తాన్ వంటి చిన్న దేశాలు కలిగి ఉన్న అణ్వాయుధ స్థావరాలను మట్టికరిపిస్తాయని అన్నారు బక్షి. ఈ పిచ్చి ముల్లా సగం ప్రపంచాన్ని తనతో తీసుకెళ్లకుండా అమెరికా నిరోధించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ జనరల్ బక్షి పిలుపునిచ్చారు. మునీర్ ప్రసంగం కాశ్మీర్ పై పెరుగుతున్న శత్రుత్వానికి అద్దం పడుతోంది. ఇంత నిర్లక్ష్యంగా ఒక దేశ ఆర్మీ చీఫ్ మాట్లాడటాన్ని భారత్ కూడా ఖండిస్తోంది. విదేశాలను బెదిరించటానికి పాక్ ఎప్పుడు పాత న్యూక్లియర్ దాడి పాడటాన్ని ప్రపంచ నేతలు కూడా తప్పుపడుతున్నారు. ఇదంతా చూస్తుంటే మునీర్ అమెరికా పర్యటనను మీడియా కవరేజ్ కోసం కారుకూతలు కూస్తున్నాడా అనే అనుమానాలను కూడా కొందరు సోషల్ మీడియాలో పంచుకుంటు-న్నారు.

## హైడ్రా మార్షల్స్ జీతాలు తగ్గవు

రూమ్ సేవలతోపాటు- -ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ -టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడించారు.

## పార్లమెంట్‌లో అదే రభస

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.

# సైబర్ మోసాలపై కేంద్రం స్పెషల్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

హెూంశాఖ ఉన్నతాధికారులతో I4C (ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్) ఆధ్వర్యంలో అమలులోకి తెచ్చిన సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హెూంశాఖ అధికారులు సమన్వయ ప్లాట్ ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్ అమలు తీరు, ప్రయోజనాలను వివరించారు. వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయం కోసం 'సమన్వయ్ ప్లాట్‌ఫాం' ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సైబర్ నేర అనుమానితుల ఖచ్చితమైన లొకేషన్లతోపాటు వారు ఉపయోగించే బ్యాంకింగ్, టెలికాం వివరాలను దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు వెంటనే పంపించేందుకు 'ప్రతిబింబ్ మాడ్యూల్' ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 'సైబర్ క్రైమ్ ఇంటర్‌స్టేట్ అసిస్టెన్స్ రిక్వెస్ట్ మాడ్యూల్' ద్వారా ఒక పోలీస్ స్టేషన్ నుండి మరొక పోలీస్ స్టేషన్‌కు సైబర్ క్రైమ్ కేసుల్లో పరస్పర సహాయం అందించవచ్చునని వివరించారు. ఆయా నేరాలకు ఉపయోగించిన సిమ్ కార్డులను, వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలను తక్షణమే బ్లాక్ చేసేలా ఎస్పీలకు సదుపాయం కల్పిస్తుందని వివరించారు. బ్యాంకింగ్ మాడ్యూల్ ద్వారా దర్యాప్తు అధికారులు బ్యాంక్ సీసీటీవీ వీడియోలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు వేగంగా కోరుకుని పొందవచ్చని తెలిపారు. క్లిష్టమైన కేసుల్లో దర్యాప్తు అధికారులకు సహాయం చేయడానికి, అలాగే విచారణలకు అవసరమైన టూల్స్ ను అందుబాటులో ఉంచడానికి ప్రత్యేకంగా టెక్నో-లీగల్ సపోర్ట్ సర్వీ స్ ను రూపొందించబడిందని తెలిపారు.

అత్యంత నైపుణ్యం కలిగిన పోలీసు అధికారుల కోర్ టీమ్‌ను తయారు చేయడమే సైబర్ కమాండో ప్రోగ్రాం లక్ష్యమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టితో రూపుదిద్దుకున్న కార్యక్రమమని తెలిపారు. IT ఇన్ఫ్రా-స్ట్రక్చర్ రక్షణకు, సైబర్ సంఘటనలకు స్పందనకై (Incident Response) డిజిటల్ ఫోరెన్సిక్స్‌లో వీరంతా నిష్ణాతులై ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తొలి బ్యాచ్‌లో 407 మంది కమాండోలు NFSU, IITs, IIITs, DIAT, RRUలలో శిక్షణ పొంది ఇప్పటికే వారు వివిధ విభాగాల్లో సేవలందిస్తున్నారని వివరించారు. ఈ సంవత్సరం చివర్లో ఇంకో బ్యాచ్ శిక్షణ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఐ4సీ (I4C) చేసిన కృషిని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఉపయోగపడటమే కేంద్రబిందువుగా ఐ4సీ సేవలు అందించాలని సూచించారు. అమిత్ షా నాయకత్వంలో సైబర్ మోసాలపట్ల స్థానిక భాషల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అందులో భాగంగా తెలంగాణ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని, అతి త్వరలోనే రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. సైబర్ టెక్నాలజీపట్ల ఆసక్తి ఉన్న హెూంగార్డు మొదలు ఎస్పీదాకా ఒక్కో జిల్లా నుండి 10 మంది చొప్పున 33 జిల్లాల నుండి ఎంపిక చేసి వారికి నిష్ణాతులతో సైబర్ మోసాలపై ఒక రోజంతా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆ సెమినార్ అనంతరం శిక్షణ పొందిన పోలీసులు తమ తమ జిల్లాల్లో టీచర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లుసహా సమాజాన్ని ప్రభావితం చేసే వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా సెమినార్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వారంతా గ్రామ గ్రామానికి వెళ్లి సైబర్ మోసాలపై అవగాహన కల్పించేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది.ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు- ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. రానున్న నాలుగైదు రోజులపాటు- హైదరాబాద్ తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

రిజర్వాయర్లలో నీటి లభ్యతను పరిశీలించారు. అలాగే రియల్ టైమ్ స్క్రీన్‌పై వాహనాల ట్రాఫిక్ రద్దీని పరిశీలించి, తక్షణ చర్యలకు సూచనలు ఇచ్చారు. అనంతరం సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీజీఎస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, ఏఐ సాంకేతికత ద్వారా గాలి నాణ్యతను మానిటర్ చేయాలని సూచించారు. ఈ మీటింగ్ లో అవేర్ డేటా అక్విజిషన్ ట్రాకర్ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షపాతం పడే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి, స్థానిక సాగునీటి సంఘాలు, సంబంధిత ఇంజనీర్లను ముందస్తు చర్యలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర సమీక్షలో ప్రజా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, నేర నియంత్రణ వంటి అంశాలపై -టె-క్నాలజీ ఆధారిత పథకాలను సీఎం ముఖ్యంగా ప్రస్తావించారు.

**సరకు రవాణాకు లాజిస్టిక్ కార్పోరేషన్ ఏర్పాటు**

సరుకు రవాణాను ఒకే గొడుగు కిందకు తేవాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. దీంతో ఆర్థికకార్యకలాపాలు పెరుగతాయని భావిస్తున్నారు. ఏపీతో పాటు- పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. దీంతో కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధి, మారి-టైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు తదితర అంశాలపై చంద్రబాబు చర్చించారు.పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు- సీఎం తెలిపారు. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో.. ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద నేషనల్ హైవేలు, రైల్వేలకు నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రతిపాదనలు పంపితే నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని.. సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. మచిలీపట్నం, మూలపేట, చినగంజాం తదితర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు- ఎన్ని చోట్ల ఏర్పాటు- చేసేందుకు అనువుగా ఉన్నాయో చూడాలని సీఎం సూచించారు. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది కలగకూడదన్నారు. కం-టైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో కం-టైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని.. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం అన్నారు.

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

వెలుతురు

## ప్రభుత్వం ఏదైనా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుంది

షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ లోని జడ్పీ సమావేశ మందిరంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ టౌన్ 132 మావల. 9 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన కుటుంబానికి ఆర్థిక భారం నుండి కాస్త ఉపశమనం కలిగించేందుకు ఒక లక్ష నగదు ఎంతో కొంత దోహదపడుతోందని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు సహకరించాలని కోరారు. పేదవారు ఆడపిల్లల పెళ్లిల్లు చేసేందుకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆర్డీవో స్రవంతి, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

**- రాహుల్‌కు కెటిఆర్ డిమాండ్**



**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు- చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు. ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ చేసింది కూడా ఓటు- చోరీ కాదా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 420 హామీలు 100 రోజుల్లోపు అమలు చేస్తామని చెప్పి గెలిచి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ఉండటం ఓటు- చోరీ కిందకి రాదా అని మండిపడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు- చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో మీరు చేసేది ఎంటి అని నిలదీశారు.

## ఇడి విచారణకు హాజరైన రానా



**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**
బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో సినీ నటుడు దగ్గుబాటి రానా సోమవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు రానాను సుమారు నాలుగు గంటలపాటు- విచారించారు. విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో రానా బ్యాంకు లావాదేవాలపై అధిరాకారులు విచిరించినట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు తీసుకున్న పారితోషకం ఇతర వివరాలపై ఇడి అధికారులు రానాను ప్రశ్నించినట్లు- తెలిసింది. రానా తన బ్యాంకు సంబంధించిన లావాదేవీల వివరాలు అధికారులకు అందించారు. బెట్టింగ్ యాప్ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి వరుసగా నిందితులను విచారిస్తోంది. ఇప్పటికే నటు-లు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకోండ, తాజాగా రానాను విచారించగా, రేపు నటి మంచులక్ష్మిని సైతం ఇడి అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని మంచు లక్ష్మికి అధికారులు నోటీ-సులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌పై నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు 29 మందిపై రాష్ట్రంలోని పలు చోట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల ఆధారంగా ఇడి రంగంలోకి దిగింది.

## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు

### - విద్యాశాఖ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**




పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు- వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జివొ జారీ చేసింది. అయితే ఇటీ-వలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (కఈఊ÷) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖ అధికారులు పునరాలోచనలో పడ్డారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ (÷ు।షర ఈశె ఊశప) ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు- విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

## భారతదేశ గొప్ప సాంస్కృతిక చరిత్ర, ఘన వారసత్వాన్ని ప్రదర్శించాలని హర్ ఘర్ తిరంగా దేశభక్తి చలనచిత్రోత్సవం లక్ష్యంగా పెట్టుకుంది"

**- సంజయ్ జాజు, కార్యదర్శి, సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ**
**- "ఈ చలన చిత్రోత్సవం స్వాతంత్ర్యం కోసం మనం చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తుంది" -**
**- కపిల్ మిశ్రా, కళలు- సంస్కృతి- భాషా మంత్రి, ఢిల్లీ**




**వెలుతురు 11 ఆగష్టు 2025 పిఐబీ ఢిల్లీ:** హర్ ఘర్ తిరంగా దేశభక్తి చలనచిత్రోత్సవం ఎంతో ఉత్సాహంతో ఇవాళ ప్రారంభమైంది. దేశ స్వాతంత్రయా నికి గౌరవం ఇస్తూ దేశవ్యాప్తంగా చేసుకునే సినీ పండుగ ఇది. 2025 ఆగస్టు 11 నుంచి 13 వరకు జరిగే ఈ ఉత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సమాచార – ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్‌డీసీ) నిర్వహిస్తోంది.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విస్తృత స్థాయిలో ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దీన్ని నిర్వహిస్తున్నారు. త్రివర్ణ పతాకంతో ప్రజలకు ఉన్న భావోద్వేగ సంబంధాన్ని మరింతగా పెంచేందుకు.. ఐక్యత, దేశభక్తిని పెంపొందించాలని ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ప్రదర్శించే చిత్రాలను నిశిత పరిశీలనతో ఎంతో జాగ్రత్తగా ఎంపికచేశారు. ప్రేక్షకులకు భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గుర్తు చేయటం, వీరుల త్యాగాలను గుర్తించటం, దేశానికి గుర్తింపు తీసుకొచ్చిన కథలను తెలియజేయాలనే లక్ష్యంతో చిత్రాలను ప్రదర్శిస్తున్నారు.
ఢిల్లీ ప్రభుత్వ కళలు, సంస్కృతి, భాషా శాఖ మంత్రి కపిల్ మిశ్రా మాట్లాడుతూ.. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను చిరకాలం గుర్తుంచుకునేలా చేసే, తరతరాలకు స్ఫూర్తినిచ్చే శక్తి సినిమాకు ఉందని అన్నారు. హర్ ఘర్ తిరంగా దేశభక్తి చలనచిత్రోత్సవం కేవలం సినిమా వేడుక మాత్రమే కాదు.. మనకు స్వాతంత్ర్య పోరాటాన్ని ఇది గుర్తు చేస్తోందని ఆయన అన్నారు.
ముంబయిలో జరిగిన కార్యక్రమంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా దేశభక్తి చలనచిత్రోత్సవం అనేది సినిమా మాధ్యమం ద్వారా దేశానికి ఉన్న గొప్ప సాంస్కృతిక చరిత్ర, ఘన వారసత్వాన్ని ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. సినిమా దృశ్య మాధ్యమంగా ఉండటం వల్ల ప్రేక్షకులపై దీర్ఘకాలిక ప్రభావం ఉంటుందన్నారు. ఈ ఉత్సవం భారతీయులందరిలో దేశభక్తిని రేకెత్తించాలని భావిస్తోందన్నారు.
ముంబయిలో జరిగిన కార్యక్రమంలో నటి శ్రియా పిల్గావ్‌కర్ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరవ్వటాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. "ఈ సినిమాలు మన వీరుల మనోధైర్యాన్ని గుర్తు చేస్తాయి. ఈ కథలను ఇతరులతో పంచుకోవటాన్ని కొనసాగించటమనేది చాలా ముఖ్యం" అని అన్నారు.

**ఢిల్లీ, ముంబయి, చెన్నై, పుణెలలో జరిగిన ప్రారంభోత్సవాలు:**

**నాలుగు నగరాల్లో ఘన వేడుకలు**

ఢిల్లీ: సిరి పోర్ట్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ ప్రభుత్వ కళలు, సంస్కృతి, భాషా శాఖ మంత్రి శ్రీ కమిల్ మిశ్రా ప్రారంభించారు. ఆయనతో పాటు సమాచార – ప్రసార మంత్రిత్వ శాఖ (ఐఎన్‌బీ) అదనపు కార్యదర్శి శ్రీ ప్రభాత్, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ (డీపీడీ) శ్రీ భూపేంద్ర కైంతోలా, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ (మీడియా, కమ్యూనికేషన్) శ్రీ ధీరేంద్ర ఓజా తదితర సీనియర్ ప్రముఖులు పాల్గొన్నారు.
ముంబయి: ఎన్ఎఫ్‌డీసీ%-%నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమా (ఎన్ఎంఐసీ) కాంప్లెక్స్‌లో ప్రారంభోత్సవం జరిగింది. సమాచార – ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సమక్షంలో ఈ వేడుక జరిగింది. ప్రముఖ నటి శ్రియా పిల్గావ్‌కర్ కూడా హాజరవ్వటంతో చిత్ర ప్రముఖుల ఆకర్షణ ఈ కార్యక్రమానికి తోడైంది. సీనియర్ అధికారులు, చిత్రనిర్మాతలు, సినీ ప్రేమికులు కూడా ఈ ఉత్సవంలో పాలుపంచుకున్నారు. అందరూ కలిసి మూడు రోజుల పాటు జరిగే స్ఫూర్తిదాయకమైన చలనచిత్ర ప్రదర్శనలకు ఒక మంచి ప్రారంభాన్నిచ్చారు.
చెన్నై: ఠాగూర్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దేశభక్తిపై లోతైన భావంతో సినిమాలు తీయటం గురించి దర్శకుడు వసంత్, కళకు ఉన్న పాత్రను ప్రధానంగా చూపించటంపై కొరియోగ్రాఫర్ కళా మాస్టర్ మాట్లాడారు. చలనచిత్రోత్సవానికి సహాయసహకారాలు అందిస్తూ ప్రోత్సహం అందిస్తోన్న తమిళ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షురాలు శ్రీ చోళ నాచియార్ కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. దేశభక్తి గురించి నటి నమిత.. సంస్కృతి, సంప్రదాయం, యువ ప్రతిభను అనుసంధానం చేయటం గురించి తమిళనాడు సంగీత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీఎస్ శివకుమార్ ప్రసంగించారు. నటుడు, దర్శకుడు, నిర్మాత శ్రీ వీర కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.
పుణె: ఎన్ఎఫ్‌డీసీ- నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియాలో (ఎన్ఎఫ్ఏఐ) జరిగిన కార్యక్రమానికి హాజరైన వారు.. ఢిల్లీ, ముంబయి, చెన్నై ప్రారంభోత్సవ వేడుక ప్రత్యక్ష ప్రసారాన్ని ఆస్వాదించారు. ఆ వెంటనే సినీ ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మహారాష్ట్ర సాంస్కృతిక రాజధానిలో జరిగిన ఈ కార్యక్రమం ఐక్యత, సంయుక్త వేడుకల స్ఫూర్తిని తెలియజేసింది.
వైవిధ్యభరితమైన, స్ఫూర్తిదాయకమైన చలనచిత్రాల ప్రదర్శనలు –
వైవిధ్యభరితమైన చలనచిత్రాల విభాగంలో ఉన్న పాత దేశభక్తి చిత్రాలు:
షహీద్ (1965)- షహీద్ భగత్ సింగ్ త్యాగాన్ని తెలియజేసే ఉత్తేజకరమైన కథ
స్వాతంత్ర్య వీర్ సావర్కర్ (2024) – స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జీవితం, భావజాలాన్ని వివరించే చిత్రం

## సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

**- షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు**
**- కలిసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి సూచన**



**హైదరాబాద్,ఆగస్ట్11(ఆర్ఎన్ఎ):**
తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

**- మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు**
**- స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం**
**- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**




**కరీంనగర్,ఆగస్టు11( వెలుతురు):**
మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

## రైళ్లలో గొలు దొంగతనాలు

**- దొంగను అరెస్ట్ చేసి సొత్తు స్వాధీనం**

**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**
మద్యం బెట్టింగ్‌లకు అలవాటు పడి గొలుసు దొంగతానలు చేస్తున్న దొంగను పట్టుకున్నారు. అతడి నుంచి చోరీ సొత్తు చాటుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న లవరాజు అనే వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.7,70,000 విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావెద్ మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా శంఖవరం మండలం జగ్గంపేటకు చెందిన కోరుప్రోలు లవరాజు (23) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పరిధి సూరారంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు- సంస్థలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస అయ్యాడు. వీటన్నింటికీ తనకు వచ్చే జీతం సరిపోకపోవడంతో దొంగతనాలకు అలవాటు- పడ్డాడు. రద్దీగా ఉన్న రైళ్లను ఎంపిక చేసుకుని మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలించడం మొదలుపెట్టాడు. తద్వారా వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో పెట్టాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి 26న సింహపురి ఎక్స్‌ప్రెస్, ఆగస్టు 2న గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బంగారు గొలుసులు చోరీ చేశాడు. బాధితుల ఫిర్యాదులతో రైల్వే ఎస్పీ చందనాదీప్తి ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్, ఎస్సై సుబ్బారెడ్డి, ఆర్పీఎఫ్‌తో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడని డీఎస్పీ వెల్లడించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు- తెలిపారు.

# సంపాదకీయం.. ఎన్నికల సంస్కరణలే శరణ్యం !




దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ది ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని **4,130**కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ం

ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. **1951** మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి.**1989**లో ఓటు హక్కును **18** ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు **1990**లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, **2009**లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, **2019**లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం **2023**లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

## రాష్ట్రానికి భారీ వర్ష సూచన

- పిడుగులతో కూడిన వర్షం పడే ఛాన్స్



**అమరావతి,ఆగస్ట్11( వెలుతురు):**

ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు- తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు- అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం ... బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది.మరోవైపు.. నంద్యాల జిల్లాలోని మిడ్తూర్‌లో భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వాగు ప్రవహిస్తోంది. నందికొట్కూరు నుంచి నంద్యాలకు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

## వాతావరణ శాఖ హెచ్చరికలు

**- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**



**అమరావతి,ఆగస్ట్11( వెలుతురు):**

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ... సోమవారం ఉదయం జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణశాఖ అధికారులతో హోం మంత్రి అనిత సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదకర హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి అనిత కోరారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

## సంసార చక్రం - పునర్జన్మ తత్త్వం

### ప్రారంభం - జననం, మరణం, తిరిగి జననం



**పూర్ణిమ పసుమర్తి**
9848490895

భగవద్గీత, ఉపనిషత్తులు, బౌద్ధ సూత్రాలు అన్నీ ఒకే సత్యాన్ని చెబుతున్నాయి
జీవి (ఆత్మ) శరీరాన్ని మార్చుకుంటూ జన్మ మరణాల చక్రంలో తిరుగుతూనే ఉంటుంది.
ఈ నిరంతర చక్రాన్నే సంసారం అంటారు.
జాతస్య హి ధ్రువో మృత్యుః
ధ్రువం జన్మ మృతస్య చ" – గీతా 2.27
జన్మించినవారికి మరణం తప్పదు, మరణించినవారికి మళ్లీ జననం తప్పదు.

**పునర్జన్మకు కారణం పునర్జన్మకు ప్రధాన మూలం కర్మ**

**కర్మ సిద్ధాంతం ప్రకారం:**

ప్రతి ఆలోచన, మాట, చర్య మన భవిష్యత్తు పరిస్థితులను నిర్ణయిస్తుంది.
చేసిన కర్మ ఫలితాలు పూర్తయ్యే వరకు ఆత్మ శరీరాన్ని తీసుకోవటం మానదు..
నీటిలో అలలు పుడితే అవి తగ్గడానికి సమయం పడుతుంది. అలాగే కర్మ ఫలితాలు కూడా తక్షణమే ముగియవు.
సంసారం అంటే ఏమిటి?
సంసారం అన్న పదానికి అర్థం – తిరుగుతూ ఉండటం, శరీరాలు, జన్మలు, మరణాలు, సంబంధాలు, సుఖదుఃఖాలు ం ఇవన్నీ ఒక చక్రంలా పునరావృతమవుతాయి.
ఉపనిషత్తులు దీనిని అనాదిగా పేర్కొంటాయి
ఆత్మకు మొదలు లేదు, అంతం లేదు.
కానీ అజ్ఞానం వల్ల అది తన అసలు స్వరూపాన్ని మరిచి, శరీర–మనసు అనుభవాలలో లీనమవుతుంది.
ఈ అజ్ఞానం నుంచి ఇష్ట ద్వేషాలు అనే ద్వంద్వాలు.. వాటివల్ల కర్మలు.. దానివల్ల పునర్జన్మ వస్తాయి..

**పునర్జన్మ ప్రక్రియ**

**భగవద్గీత (8.6)లో శ్రీకృష్ణుడు చెప్పాడు:**

యంయం వాపి స్మరన్భావం
త్యజత్యంతే కలేవరం
తం తమేవైతి కౌంతేయ
సదా తద్భావ భావితః"
మరణ సమయంలో ఏ భావనలో ఉంటే, ఆ భావనకు అనుగుణంగా జీవి తదుపరి జన్మ పొందుతుంది.

**దీని అర్థం:**

**చివరి క్షణంలోని మనసు స్థితి అత్యంత ముఖ్యమైనది.**

కానీ ఆ స్థితి ఒక్కరోజులో రాదు – అది జీవితాంతం పెంచుకున్న ఆలోచనల ఫలితం.
సంసారం నుండి విముక్తి – మోక్షం
సంసార చక్రం శాశ్వతం కాదు. ఆత్మ జ్ఞానం, వైరాగ్యం, భక్తి ద్వారా ఈ చక్రం నుండి బయటపడగలదు.

**మోక్షానికి మార్గాలు:**

1. జ్ఞానయోగం – ఆత్మను శరీరం నుండి వేరుగా గ్రహించడం.
2. భక్తియోగం – భగవంతుని పూర్ణ ఆశ్రయం.
3. కర్మయోగం – ఫల ఆశ లేకుండా ధర్మ కర్మ చేయడం.
4. ధ్యానయోగం – మనస్సును ఒకే సత్యంలో నిలపడం.

**తాత్విక విశ్లేషణ**

వేదాంతం చెబుతుంది: పునర్జన్మ అనేది కర్మలకి ఫలితం మాత్రమే. ఆత్మ అనేది జన్మ మరణాలకు అతీతం.
యోగ శాస్త్రం చెబుతుంది: సంసారం ఒక మాయా ప్రదర్శనబీ యోగి దాన్ని అతని యోగాగ్నిలో భస్మము చేయగలడు.
ఉపమానం
నూలు వడకడం ఆగితే కొత్త వస్త్రం రావడం ఆగిపోతుంది. అలాగే కర్మ చెయ్యటం అనే చక్రం ఆగిపోతే, కొత్త జన్మ లేదు.
సన్నివేశాలు మారినా తెర మాత్రం అలాగే ఉంటుంది.. ఎన్ని జన్మలు మారినా ఆత్మ మాత్రం స్థిరంగానే ఉంటుంది

**సంసారం అనేది**

అజ్ఞానంనుంచి కర్మ దానివల్ల పునర్జన్మ దానివల్ల మరణం..మళ్లీ జన్మ
ఈ చక్రం మోక్షం వరకు కొనసాగుతుంది.
మోక్షం అనేది ఈ చక్రం నుండి బయటపడి శాశ్వత ఆత్మ శాంతిలో ఉండిపోవటం..
పునర్జన్మల చక్రం తిరుగుతుంది
తనను తాను మరిచిన ఆత్మ..
జ్ఞానదీపం వెలిగించగానే..
సంసారం కరిగిపోతుంది..

## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

**- ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ**

**- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**

బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారీకేడ్లు దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారీకేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు
# కోట్ల శ్రీధర్ అనారోగ్యంతో మృతి

**- పార్థికదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన ఇబ్రహీంపట్నం సేషన్స్ కోర్టు ఏపిపి వేధిరె వేణు గోపాల్ రెడ్డి**



**మంచాల వెలుతురు ఆగష్టు 11:**
మంచాల మండలం మంచాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల శ్రీధర్ (56) అనారోగ్యంతో మరణించాడు మరణవార్త తెలుసుకున్న ఇబ్రహీంపట్నం15వ అదనపు జిల్లా సేషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెదిరె వేణుగోపాల్ రెడ్డి పరమర్శించి కోట్ల శ్రీధర్ పార్థికదేహంపై పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం శ్రీధర్ కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరెడ్డి కరుణాకర్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండ లేమూర్ గ్రామంలో తొలగించిన బిజెపి జెండా దిమ్మను పరిశీలించిన బిజెపి నాయకులు


**- వెంటనే జెండా దిమ్మను నిర్మించాలి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి**



**మంచాల వెలుతురు ఆగస్టు11:**
మంచాల మండలం బండ లేమూర్ గ్రామంలో ఉన్న బిజెపి జెండా దిమ్మను తొలగించారు విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు మండలం అధ్యక్షుడు నూకం రాజు ముది రాజ్ ఆధ్వర్యంలో తొలగించిన బిజె పి పార్టీ జెండాను పరిశీలించిన, నాయకులు ఎవ్వరూ తొలగించారు అని ఆరా తీయగా గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు అని తెలిసింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దిమ్మను ఎలా తొలగిస్తారు అని గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండు రంగారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి దిమ్మను నిర్మిస్తాంఅని చెప్పాడు పది రోజుల్లో బిజెపి జెండా నిర్మాణం పూర్తి చేయక పోతే ఆందోళన చేస్తాం అని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రకౌన్సిల్ సభ్యులు వింజమూరు వెంకట రెడ్డి జిల్లా నాయకుడు దన్నే బాషయ్య రాష్ట్ర నాయకులు మారగోని శ్రీశైలం జిల్లా నాయకుడు పాండల జంగయ్య గౌడ్ సహకార బ్యాంక్ డైరెక్టర్ జనా ర్దన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెదిరే జగదీశ్వర్ రెడ్డి నాయకులు మెండు వెంకటరెడ్డి, కొత్తపల్లి మహేందర్ గౌడ్, కొంగర శేఖర్ రెడ్డి, గంట నరసింహారెడ్డి బండ లేమూర్ గ్రామ నాయకులు శివ రామ్ లక్ష్మణ్ జొన్నాలగడ్డ వినోద్ హన్మంత్ తదితరులు పాల్గొన్నారు

## బండ లేమూర్ గ్రామంలో తొలగించిన తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మను నిర్మించాలి

**- గ్రామ పంచాయితి కార్యదర్శికి వినతి పత్రం సమర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**మంచాల వెలుతురు ఆగస్టు11:**
మంచాల మండలం బండ లేమూర్ గ్రామంలో గ్రామపంచాయితి సిబ్బంది తొలగించిన తెలుగుదేశం పార్టీ దిమ్మను మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి తొలగించిన దిమ్మను పరిశీలించారు అనంతరం గ్రామ పంచాయితి కార్యాలయంలో గ్రామ కార్యదర్శి పాండు రంగారెడ్డి రెడ్డిని కలిసి మాపార్టీ నాయకులకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా జెండా దిమ్మను ఎలా తొలగించారు అని అడిగారు వెంటనే జెండా దిమ్మను నిర్మించాలి అని కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మండలం అధ్యక్షుడు వెంకట్,రెడ్డి,మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక గుర్తింపు ఉన్న పార్టీ అలాంటి పార్టీ జెండా దిమ్మను గ్రామ పంచాయితి సిబ్బంది తొలగించటం సరైన పద్ధతి కాదు దేనికైనా జెండా దిమ్మె అడ్డు ఉంటే పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వాలి కాని తొలగించటం సారి కాదు అన్నారు వెంటనే కార్యదర్శి స్పందించి ఎక్కడ జెండా దిమ్మ ఉన్నదో అక్కడే పదిహేను రోజుల్లో జెండా నిర్మాణం చేయాలి అని డిమాండ్ చేశారు లేని పక్షంలో పై అధికారులకు పిర్యాదు చేస్తాం అన్నారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి, జక్క రాంరెడ్డి రాష్ట్ర నాయకులు వంగాల కృష్ణ కంటేకర్ లక్ష్మణ్ జీ ఎరుకొండ భద్రయ్య యండి హజిం తదితరులు పాల్గొన్నారు

## డివిజన్ లో సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 11:**



సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని బోయాబస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు అక్కడున్న సమస్యలను తెలుసుకొని అధికారులతో కలిసి వెంటనే దాన్ని పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పవన్ ఏఈ ప్రవీణ్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, జాకి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ

**- ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మాత్రల పంపిణీ.**
**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు**




**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 11:**
రంగారెడ్డి జిల్లాలో నులిపురుగుల దినోత్సవం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా డాక్టర్ బి వెంకటేశ్వర్ రావు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 11వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్లో గల విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు (ఆల్బెండజోల్) పాఠశాల విద్యార్థులకు, రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అంగన్వాడి కార్యకర్తలచే సబ్ సెంటర్లలో ఏఎన్ఎం ఆశాలచే పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమం వల్ల చిన్నారులలో అలసట బలహీనత కడుపునొప్పి సమస్యలకు స్వస్తి పలకవచ్చు అని, పిల్లల్లో శక్తి సామర్థ్యం ఆకలి పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ యొక్క నులిపురుగులు, పిల్లలలో పాదరక్షలు లేకుండా ఆడడం బహిరంగ మలవిసర్జన, మురికి చేతుల ద్వారా సోకుతుందని అన్నారు. ఇందువలన ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు చేతి పరిశుభ్రంగా విధానము బోధించి, విద్యార్థులచే ప్రదర్శించారు మరియు వ్యక్తిగత శుభ్రత చేతి నులిపురుగుల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్ని, జిల్లా రోగ నిరోధకత అధికారి డాక్టర్ శికాహయత్, కళాశాల ప్రిన్సిపాల్ ఫకీరా, డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ దివ్య, జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు డిపిఓ అక్రమ్ మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు అందచేత**
**- పాఠశాలలు కళాశాలలో విజయవంతంగా కొనసాగాలి**
**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 11:**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. హైదరాబాద్ షేక్ పేట సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాల నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 వరకు రాష్ట్రంలోని 33 జిల్లాలలో 96 లక్షల 17 వేల పైగా విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు పాఠశాలలను ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల టెస్టులతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. దేశ సంపద విద్యార్థులే కాబట్టి ప్రతి ఒక్కరూ చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35700 అంగన్వాడి కేంద్రాలలో అలాగే 52165 వివిధ పాఠశాలల్లో నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టనున్నట్లు అలాగే పిల్లలకు పిల్లలకు వివిధ మోతాదుల్లో టాబ్లెట్లను అందించాలని మంత్రి సూచించారు. తదుపరి పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందజేశారు. రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ 1-19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించనున్నట్లు తెలిపారు.







రాష్ట్రవ్యాప్తంగా నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతంగా చేపట్టనున్నట్లు అన్ని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ఎక్కువగా చేపట్టనున్నట్లు ముఖ్యంగా బాల బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నులి పురుగుల వలన కలిగే ఆరోగ్య నష్టాల పై ఈ సందర్భంగా వివరించారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 11 లక్షల మందికి జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 18 వరకు చేపట్టే కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ ప్రవేట్ జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం కూడా పిల్లలు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తప్పక తీసుకోవాలని అన్నారు. పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తూ నులి పురుగులు కడుపులో ఉంటే రక్తహీనత సమస్య తో పాటు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని కలెక్టర్ వివరించారు. ఈ టాబ్లెట్లను నర్సుల పర్యవేక్షణలో పిల్లలకు అందజేయడం జరుగుతుందని ఆమె వివరించారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నులిపురుగుల నివారణ పై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, పాఠశాల ప్రిన్సిపల్ బాలస్వామి, డి ఐ ఓ డాక్టర్ శ్రీధర్, డి ఎం ఓ రాములు, తాసిల్దార్ అనితారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపి వారి వలలో
# బీసీలు పడొద్దు

**డా. అవ్వారు వేణు కుమార్**
**స్టేట్ కోఆర్డినేటర్,**
**బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం**




హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 11:
బీసీలలో ముస్లింలు మొదటి నుంచీ ఉన్న వారే.మన రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా కూడా, సామాజికంగా వెనుకబడిన ముస్లిం వర్గాలు బీసీ జాబితాలో స్థానం పొందాయి. ప్రధాని సొంత రాష్ట్రం మైన గుజరాత్ లోను ,ఉత్తరప్రదేశ్లోను మధ్యప్రదేశ్లోను ,రాజస్థాన్లోనూ బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలోనూ ముస్లింలు బీసీలలో స్థానం పొంది ఉన్నారు. వారిని బీసీ జాబితా నుంచి తొలగించడం అంటే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినట్లే. రాజ్యాంగం స్పష్టంగా చెబుతుంది ః బీసీ అనేది మతానికి సంబంధం లేదు, అది పూర్తిగా సామాజిక, విద్యాపరమైన వెనుకబాటు ఆధారంగా నిర్ణయించబడుతుంది. ఆర్థిక స్తోమతకు దీంట్లో సంబంధం లేదు. అంతే కాకుండా, రాజ్యాంగం మత ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అనుమతించదు, కానీ మతం పక్కన పెట్టి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని మాత్రం హామీ ఇస్తుంది. బీసీ జాబితాలోని ముస్లింలు హక్కు సంపాదించుకున్నవారు. దానిని ఎవరు కాల రాయ లేరు. ఇప్పుడు బీజేపీ చేసే ప్రయత్నం ఒక రాజకీయ మాయ. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు నోరు మూసుకుని కూర్చున్న వారు, ఇప్పుడు బయటకు వచ్చి బీసీల పేరుతో నాటకాలు ఆడుతున్నారు. ఇది నిజానికి బీసీల మధ్య విభేదాలు సృష్టించి, ఐక్యతను చెరిపేసే కుట్ర. ఒక వర్గాన్ని బీసీల జాబితా నుంచి తీసేయడం అంటే మిగతా బీసీలకూ రేపు అదే పరిస్థితి రావడానికి తలుపు తెరవడం. హిందుత్వ ఎజెండా ను ముందుకు తేవడం ఈ విధంగా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, వాస్తవాలను వక్రీకరించడం – దీనినే వితండవాదం అంటారు. బీసీలు జాగ్రత్తగా ఉండాలి. మన హక్కులను కాపాడుకోవాలంటే, ఎవరి వలలో పడకుండా, మనలో మనం ఐక్యంగా నిలబడాలి. విచ్ఛిన్నకర శక్తులకు లొంగకూడదు

జై బీసీ
జై పూలే
జై సావిత్రి
జై అంబేద్కర్
జై భారత రాజ్యాంగం

## రజాకార్ల సింహ స్వప్నం, చరిత్ర మరిచిన యోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్

**- మొగిలయ్య గౌడ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి**
**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 11:**
చరిత్ర మరచిన యోధుడు,రజాకార్ల సింహ స్వప్నం బత్తిని మొగిలయ్య గౌడ్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం రోజున మొగిలయ్య గౌడ్ యొక్క 80 వర్ధంతి పురస్కరించుకొని జాజుల మాట్లాడుతూ దృఢమైన దేహ దారుఢ్యంతో ఆరడుగుల ఎత్తుతో శరీరం నిండా దేశభక్తిని నింపుకుని,గీతవృత్తి పని చేస్తూనే ఆయన స్నేహితులతో ఆర్య సమాజ్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనే వారని 1946 లో వీరు జెండా ఎత్తాలని నిరయించు కున్నారు, నిజాం రాజు మాత్రం అధికారికంగా త్రివర్ణ పతాకవిష్కరణను నిషేధించాడనీ. 1946 ఆగస్టు 11న వరంగల్ తూర్పు కోటలో అప్పటి దేశ భక్తులు బత్తిని మొగిలయ్య ఆధ్వర్యంలో హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, కొంత మందీ ఆర్యసమాజ్ కార్యకర్తలు,కాంగ్రెస్ వలంటీర్లు తమ ప్రాణాలు లెక్కచేయకుండా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పిల్లలు, పెద్దలు దేశభక్తి గీతాలను ఆలపించారు. కోటలో జాతీయ జెండా రెపరెప లాడుతున్న విషయం రజాకార్లకు తెలిసింది. ఖాసీం షరీఫ్ నేతత్వంలో 200 మంది రజాకార్లు జెండా ఎత్తిన నాయకులపై దాడికి వస్తే వారితో యుద్ధం చేసి వీరికి ప్రాణబిక్ష పెట్టి అమరుడైన దేశ భక్తుడు బత్తిని మొగిలయ్య గారనీ అతని చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలనీ లింగంగౌడ్ అన్నారు





## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలి

**- సుల్తాన్ బజార్ ఏసీపీ ఎం.మట్టయ్య**



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 11:**
భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని సుల్తాన్ బజార్ ఏసీపీ ఎం.మట్టయ్య భక్తులకు సూచించారు. సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ నేతృత్వంలో వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చూడాలని కోరుతూ సుల్తాన్ జార్ ఏసీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ముఖ్యంగా నారాయణగూడ, సుల్తాన్ బజార్, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధి లోని వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదని, వాటిని సరిచేసి పనిచేసేలా చూడాలని వారు ఏసీపీని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ ప్రతినిధులు మధుసూదన్ సోమాని, యూనుస్, ఆడ్వొకేట్ సత్యనారాయణ, బసంతి కౌర్, శ్రీలత, వంజరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఉర్సు ఉత్సవాలకు 2 క్వింటాల బియ్యం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు



**కేసముద్రం వెలుతురు ఆగస్టు 11:**
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరిమనులు లు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ ముస్లిం పెద్దలు అడిగిన వెంటనే స్పందించి వారికి 2 క్వింటాల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహాబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా ఫిర్యాదు చేయండి - ఎస్సై సునంద

**- మోడల్ విద్యాలయంలో షీ టీం సదస్సు..**

**- అలరించిన కళాజాత బృందం ప్రదర్శనలు.**



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 11:**
మహిళలపై అనుచితంగా ప్రవర్తిస్తే ధైర్యంగా షీ టీంకు ఫోన్ ద్వారా సమాచారంఅందించాలని( ఫోన్ నెం. 871 265 6935),మీ పేర్లు గోప్యంగా ఉంచుతామని షీ టీం ఎస్సై సునంద విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు నెల్లికుదురు ఎస్ హెచ్ ఓ చిర్రా రమేష్ బాబు,షీ టీం ఎస్ఐ సునంద సంయుక్తంగా స్థానిక మోడల్ విద్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని,విద్యార్థిని,విద్యార్థులు సోషల్ మీడియాతొ జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. ఏమైంది పోయినవా నీకు మీ భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. గ్రామాలలో ఎవరైనా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినా విక్రయించిన సమాచారం అందించాలన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, పోలీస్ కళాబృందం వారిచే డ్రామా,పాటలు,మ్యాజిక్ షో ల ద్వారా 400 మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమస్య వచ్చినప్పుడు డయల్ 100 సేవలను వినియోగించుకొని పరిష్కరించు కోవాలని సూచించారు.సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని , అపరిచిత వ్యక్తుల వద్ద నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెం.1930 కి ఫిర్యాదు చేయాలని, సేఫ్ ఆప్, ఫోక్సో చట్టం గురించి వివరించారు.యాంటీ హ్యూమన్ ట్రాఫ్కింగ్ గురించి ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ వివరించారు. కార్యక్రమంలో షీ టీం సిబ్బంది అరుణ రమేష్ ,సౌభాగ్య,నెల్లికుదురు ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి కానిస్టేబుల్ రాము, ఉమెన్ కానిస్టేబుల్స్ రమ, హైమ. కళాజాత బృందం సతీష్ కుమార్, తిరుపతి, పృధ్విరాజ్ భరోసా స్టాప్ బేబీ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**చందూరు కస్తూరిబా బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**రుచి చూసి ఆహార నాణ్యత పరిశీలన**

**ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన కూడా నాణ్యత పెరగలేదు**

**విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యం**

**విద్యార్థుల సంఖ్యకు వండిన ఆహారానికి కుదరని పొంతన**

**వండిన ఆహారం ఇంతమంది విద్యార్థులకు ఎలా సరిపోతుందంటూ సిబ్బందిపై ఆగ్రహం**

**డార్మెటరీ హాల్స్ తరగతి గదులు వంటగది పాఠశాల ను, చుట్టూ పరిసరాల పరిశీలన**

**ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముఖాముఖి**

**పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థినులు**

**వేడి నీటి సదుపాయం, పడుకోవడానికి బెడ్స్ పరుపులు, బ్లాంకెట్స్, ఆట స్థలం బాత్రూమ్స్, టాయిలెట్స్ కల్పించాలని ఎమ్మెల్యే ని కోరిన విద్యార్థినులు**

**మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థినులు కోరిన అంశాలను కల్పిస్తానని హామీ**

**మునుగోడు వెలుతురు ఆగస్టు 11:**



## చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి

**- కరపత్రం విడుదల చేసిన పల్లగొర్ల మోదీ రాందేవ్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 11:**
భువనగిరి ఓబీసీ సమస్యల పైన ఆగస్టు 18, 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు.బి సి విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, రానున్న బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని అలాగే విద్యారంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని,దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు. ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు. బీసీలకు రాను ఎన్నికల్లో 42% జీవో తీసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని,రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో సవతి తల్లి ప్రేమతో ధర్నా చేస్తున్ననారు బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్నిగుండం చేసుకొని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంపత్, మంజుల,శిరీష గౌడ్,ఉమా రెడ్డి, స్నేహ,రమాదేవి, ఉదయ్, మానస,ప్రత్యూష, విగ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణకే ప్రథమ ప్రాధాన్యం...
# ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

**- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు విజ్ఞప్తి..**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 11:**
అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు సోమవారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ...అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు. నీటిలో ఉండే వంతెనలు, కట్టలు దాటవద్దని, జలపాతాలు, వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ పోల్‌లు, వైర్లను తాకవద్దని, బట్టలు అరేసే ఇనుప వైర్లను తాకవద్దని తెలిపారు. "ప్రజల రక్షణకే ప్రాధాన్యం... ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి విపత్తులు ఎదురైన అధికారులు లేదా స్థానిక నాయకులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. .

## పార్లమెంట్ ఇంచార్జ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్



పార్టీ ఇంచార్జిగా ఇటీవల నియమితులైన బండి రమేష్ ను జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా కూకట్‌పల్లిలోని వారి క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మాట్లాడుతూ...జహీరాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ జహీరాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి ఆరా తీయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి పథకాలను శ్రీకారం చుట్టిందని ఆ ప్రభుత్వ పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించినట్లు ఆమె తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో పర్యటిస్తారని వారు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

**అమీన్‌పూర్ వెలుతురు ఆగస్టు 11:**



సోమవారం రోజున అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి మరియు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పై బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా కమిషన్లు వసూలు చేసి ప్రజలను పీడించిన చరిత్ర మీ పార్టీదని, మా కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన ఈ అసత్య, అనవసర వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

## కంటి వైద్య శిబిరం తో పేదలకు మేలు..

- మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు.



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 11:**
ఉచిత కంటి వైద్య శిబిరం తో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రగతి సేవా సమితి సేవ అభినందనీయమని మాజీ జెడ్పిటిసి హెచ్చు వెంకటేశ్వర్లు అన్నారు. మానుకోట జిల్లా నెల్లికుదురు మండల కేంద్రం విశ్రాంతి భవనంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి హాస్పిటల్ వైద్యులచే సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.దీనిని మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరం ప్రారంభించారు.ఈ ప్రాంతంలో ప్రగతి సేవా సమితి మరిన్ని సహాయక చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు.సమితి మండల కోఆర్డినేటర్ చెడపాక వెంకన్న మాట్లాడుతూ..సామాజిక,ఆర్థిక అక్షరాస్యత ప్రగతి సేవా సమితి పనిచేస్తుందని, రైతులతో పొదుపులు,వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి మేనేజ్మెంట్,రాజే, డా.వట్టిమల్ల సింధుజ, మున్నూరి ప్రణతి బృందం ప్రగతి విలేజ్ కోఆర్డినేటర్ చినపాక మహేశ్వరి,మౌనేందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రాబ్లమ్స్ పై"బిజెపి లీడర్స్"ఆఫీసర్స్ తో మీట్..



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 11:**
ప్రాబ్లమ్స్ ను సాల్వ్ చేయాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా,మండల లీడర్స్ ఎంపీడీవో సింగారపు కుమార్,ఎం ఏ ఓ షేక్ యాస్మిన్,ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ లతో సోమవారం వేర్వేరుగా వారి కార్యాలయాలలో మీటయ్యారు. అనంతరం రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ..గ్రామాలలో అంతర్గత రోడ్ల పరిస్థితి ఎంపీడీవో కుమార్ దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఎవో యాస్మిన్ తో కేంద్రం రాష్ట్రానికి కావలసినంత యూరియా సప్లై చేసినప్పటికీ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.రైతులకు యూరియ,ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ ను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు పెండింగ్లో ఉన్న విశ్వకర్మ యోజన, ముద్ర లోన్స్ వెంటనే మంజూరు చేయాలని కోరామన్నారు.ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సైతం అందజేశామన్నారు.కార్యక్రమంలో జిల్లా నేతలు పర్నే ప్రభాకర్ రెడ్డి,నల్లాని పాపారావు, మండల నాయకులు కుక్కల ఐలయ్య ,సురేష్, సుందర్, సుధాకర్, నవీన్, మహేష్, ప్రవీణ్, రమేష్, సందీప్, కృష్ణ, జవహర్లాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ల లో 11 కె.వి బ్రేకర్లు ప్రారంభం..



**ఇనుగుర్తి / నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 11:**
మానుకోట జిల్లా నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలకు చెందిన చిన్ననాగారం సబ్‌స్టేషన్ నుంచి జామ తండ, సీతారాంపురం ఫీడర్లను వేరుచేసి 11 కె.వి నూతన బ్రేకర్ లను,నెల్లికుదురు సబ్‌స్టేషన్ నైనాల నుంచి రావిరాల బ్రేకర్లను మానుకోట ఎస్ ఈ పి.విజయేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బ్రేకర్లతో విద్యుత్ సరఫరా కు అంతరాయం తగ్గి, నాణ్యమైన కరెంటు వినియోగదారులకు అందుతుందన్నారు. కార్యక్రమంలో డి.ఇ బి.రవి, ఏడిఈ చలపతిరావు,ఎ. ఇ సింధు, ఏ ఎల్ ఎం శ్రీకాంత్,షేక్ ముస్తఫా, వి.డబ్ల్యూ మునిగంటి సందీప్ చారి సిబ్బంది పాల్గొన్నారు.

## 3న మహాగర్జనకు తరలిరావాలి..

- ఎమ్మెస్పీ జాతీయ నేత సుబ్బారావు



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 11**
వృద్ధులు,వితంతువులు,వికలాంగులు,చేనేత,గీత, బీడీ కార్మికులకు పెన్షన్లు పెంచాలని కోరుతూ సెప్టెంబర్ 3న,తలపెట్టిన మహా గర్జనకు లక్షలాదిగా తరలిరావాలని ఎంఎస్పీ జాతీయ నేత ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు పిలుపునిచ్చారు. విహెచ్పిఎస్ జిల్లా నేత చెడుపాక లక్ష్మయ్య అధ్యక్షతన మండల కేంద్రం ఇనుగుర్తిలో సోమవారం సమావేశం జరిగింది.సుబ్బారావు మాట్లాడుతూ..ఈనెల 19న మరిపెడలో జరిగే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నేతలు పోలేపాక శంకర్,ఎండి పాషా,చెడుపాక యాకన్న,బూర రాఘవరాజు, కొయ్యడి సత్తయ్య గౌడ్, కుమార్, దికొండ శ్రీలత,ముత్యాల సుజాత,మద్దెల రాములు, సంతోష,శ్రీను, గాడిపెల్లి శ్రీను,ఆదిత్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'తీజ్'లో బిజెవైఎం రాష్ట్ర నేత"మదన్లాల్"



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 11:**
బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి,రత్తిరాం తండా మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్లాల్ మండలంలోని రత్తిరాం తండా తీజ్ సంబరాలలో పాల్గొని గిరిజన గిరిజన మహిళలతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీజ్ తో గిరిజన యువతులకు మంచి భర్త లభించాలని,మహిళల లో ఐక్యత పెంపొందుతుందని, గిరిజన సంప్రదాయానికి ప్రతీక అన్నారు.

## నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...**





**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 11:**
నులిపురుగుల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని లకు ఎమ్మెల్యే నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులి పురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా జరుపుకుంటామని తెలిపారు. ఈ వ్యాధి వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వలన, వండిన మరియు కలుషితమైన ఆహారం , స్వీట్స్ మరియు ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వంటి వివిధ కారణాలవల్ల పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందని అన్నారు. అందుకే ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా ఈ నూలి పురుగుల నివారణ కొరకై ఈ టాబ్లెట్లను పిల్లలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ , గణేష్, దీపక్, చంద్రయ్య, జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- చెరువులు, వాగులు వంకల నీటి ప్రవాహానికి ప్రజలు దూరం ఉండాలి...**

**- కాంగ్రెస్ నాయకులు కె ప్రసాద్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 11:**
గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావొద్దని, ముఖ్యంగా జంతువుల కాపరులు అడవులకు వెళ్ళినప్పుడు వర్షం నుంచి రక్షణ పొందేందుకు గొడుగు లేదా ఇతర పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కె ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తూ, రాబోయే రోజుల్లో కూడా భారీ వర్షల నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల సూచన మేరకు ప్రజలు ముందుకు సాగాలని, ఇళ్లల్లో కరెంట్ హీటర్, ఇతర పరికరాల వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, భారీ ప్రవహాల వల్ల చెరువులు, వాగులు, వంకలు పూర్తిగా నిడిపోయాయని, వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా అటు వైపు వెళ్ళొద్దని, మరి ముఖ్యంగా రైతులు మోటార్ల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ మాత్రం వైర్లు నీటికి అనుకోకుండా జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ సిబ్బంది అలెర్ట్ గా ఉన్నందున విద్యుత్ సమస్యలను స్థానిక లైన్ మెన్ ల దృష్టికి తీసుకెళ్తే వారు పరిష్కరిస్తారని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ నిత్యం ప్రజలకు బయటికి రావొద్దని సూచనాలు జారీ చేస్తున్నందున ప్రజలు అధికారుల సూచనలను పాటించాలని కె ప్రసాద్ రెడ్డి కోరారు.

## నిత్యదాతకు గజమాలతో సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్ట్ 11 :**
నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ నిర్మాణం నుండి సహకరించిన నారాయణి మెగా షాపింగ్ మాల్ నారాయణఖేడ్ ఓనర్స్ చిప్ప అనంత అండ్ బ్రదర్స్ ని ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం గజమాలతో సత్కరించారు. శ్రావణమాసం మూడవ సోమవారం ఉదయం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం, మహా హారతి, పుష్పాభిషేకం, హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణ తదితర కార్యక్రమాల్ని చిప్ప సరిత విట్టల్ దంపతులు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు నారాయణి మెగా షాపింగ్ మాల్ చిప్ప అనంతం అండ్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, శ్రీ భక్త మార్కండేయ కమిటీ సభ్యులు,భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఇండియా కూటమి ఎంపీల అరెస్ట్

## అప్రజాస్వామికం

**- ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సిగ్గుచేటు**

**- ఓట్ల చోరీపై ఈసీ వాస్తవాలను వెల్లడించాలి**

**- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్**

**హైదరాబాద్ వెలుతురు ఆగష్టు 11:**
దేశ రాజధానిలో ఇండియా కూటమి ఎంపీలపై ఎన్డీయే సర్కార్ వ్యవహరించిన తీరును తప్పుపట్టారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విపక్ష ఎంపీలు ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.



ఓట్ల గల్లంతుపై ఎలక్షన్ కమిషన్ వాస్తవాలు చెప్పాలని ప్రజల పక్షాన నిలదీయడానికి ర్యాలీ నిర్వహిస్తే.. పోలీసు బలగాలతో అడ్డుకోవడం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని.. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడంనిజంగా సిగ్గుచేటన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఓటే ప్రధాన ఆయుధం అన్నారు. అలాంటి ఓటును ధన దాహంతో కేంద్రంతో కుమ్మక్కైన ఎలక్షన్ కమిషన్.. కర్నాటకలోని ఓ పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లను, బీహార్ లో 58 లక్షల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. అధికారం కోసం మోదీ సర్కార్ ఎంతటి దిగజారిడు రాజకీయాలైనా చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. కేంద్రం ఒత్తిళ్లకు తలొగ్గి ఎలక్షన్ కమిషన్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని ఇందిరా శోభన్ హితవు పలికారు. ఈ ఓట్ల చోరీకి నిరసనగా తమ అధినేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చారని ఆమె గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీరు సైతం భాగస్వాములు కావాలనుకుంటే 9650003420 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలని ఇందిరాశోభన్ పిలుపునిచ్చారు.

## బీసీ ఉద్యమాన్ని పల్లెకు తీసుక పోదాం....

**- డా. అవ్వారు వేణు కుమార్ స్టేట్ కోఆర్డినేటర్ బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం**

**- కాంగ్రెస్ కులతత్వం, బిజెపి హిందుత్వం ముసుగులో బీసీలం మోసపోవద్దు....**

**హైదరాబాద్ వెలుతురు ఆగష్టు 11:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి నష్టాన్ని పల్లె ప్రజలకు వివరించి చెప్పడానికి బీసీ ఉద్యమాలు గ్రామాలకు తరలుదాం ఉస్మానియా యూనివర్సిటీ నిరుద్యోగ సభలో డా.అవ్వారు వేణు కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం బీసీల విషయంలో ఆవు–తోడేలు లాగా, నోటితో తీయగా, నొసటితో పుల్లగా అన్నట్లు, బీసీలను తోడేలు లాగా



మింగేయడం కోసం ఒక మంచి డ్రామా నడుపుతూ ఢిల్లీకి వెళ్లి నటన చేశాడు. దాదాపుగా మూడు నెలల నుండి రాష్ట్రపతి గారిని గాని ప్రధానమంత్రి గారిని గాని కలవకుండా ఒకరోజు ఢిల్లీ టూర్ లాగా వెళ్లి బీసీ ఉద్ధారకుడుగా పేర్కొంటూ రాహుల్ గాంధీ గారిని 2029 లో ప్రధానమంత్రిని చేసుకొని 9వ షెడ్యూల్లో ఏర్పాటు చేసుకోవచ్చని ఢిల్లీలో తన ప్రసంగంలో చెప్పినాడు

వీరు అధికారంలో ఉన్న రాష్ట్రములో ముఖ్యమంత్రి ముఖ్య నాయకత్వం వహించి నిర్వహించిన సభకు, వీరి అధిష్టానం సభ్యులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గారు కూడా హాజరు కాలేదు. ఇక్కడ స్పష్టంగా అర్థమయ్యేదేమంటే బిజెపి హిందుత్వ ముసుగులో ఓట్లు వేయించుకుంటుంది, కాంగ్రెస్ కులతత్వం ముసుగులో ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నం మొదలుపెట్టింది. ఇవి రెండూ ఒకే నాణానికి బొమ్మ- బొరుసు లాంటివి అని గుర్తుంచుకోవాలి.

### బీసీలరా తస్మాత్ జాగ్రత్త !

ఈ రెండు ప్రధాన పార్టీలకు భవిష్యత్తులో బుద్ధి చెప్పకపోతే బీసీ భావితరం ప్రధానంగా విద్యార్థి, యువత అంధకారంలోకి వెళ్ళిపోతుంది. ఇప్పటికైనా తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల మాదిరిగా ఒక రాజకీయ శక్తిగా కలిసి వచ్చే పార్టీలతో, సంఘాలతో, వ్యక్తులతో, మేధావులతో తెలంగాణలో బడుగు బలహీనవర్గాల రాజ్యాన్ని ఏర్పాటు చేద్దాం. అందుకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం (బీసీ మేధావుల వేదికను )నాయకత్వ స్థానంలో ఉంచి రాజ్యాధికారం కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## ధర్మ సంరక్షణకు మహా యజ్ఞం

**- భక్తిశ్రద్ధలతో లక్ష జపం**

**- వైభవంగా శివపార్వతుల కళ్యాణం**


**- వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు**

**- హాజరైన మాజీ మంత్రి చంద్రశేఖర్**

**- హైదరాబాద్, మియాపూర్ అడిషనల్ ఎస్పి సత్యనారాయణ రాజు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 11:**
విశ్వంలోని సకలప్రాణి కోటికి మృత్యు





భయం తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని, రైతులకు పుష్కలమైన పంటలు పండాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మృత్యు మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూతగిరి, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో



సోమవారం ఉదయం 10:55 గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం,11:15 గంటలకు మృత్యుంజయ మహా యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు "ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారుకమివ బంధనన్ మృత్యో ముక్షీయ మామృతాయో" అనే మంత్రాన్ని లక్ష సార్లు జపించారు. 12:58 నిమిషాలకు భక్తులు, అర్చకులు మృత్యుంజయ మహా యజ్ఞాన్ని పూర్ణాహుతి, మహా మంగళ నిర్వహించారు. యజ్ఞానికి మాజీమంత్రి చంద్రశేఖర్, హైదరాబాద్, మియాపూర్ అడిషనల్ ఎస్పి సత్యనారాయణ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పీఠాధిపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాల శాలులకు సన్మానించారు. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర కర్ణాటక భక్తులు యజ్ఞానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిశ్రీగిరిమాత, జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు శ్రీపాద స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోటా శ్రీనివాస్, నాగన్న పాటిల్, బి కృష్ణ, గొల్ల నరసింహులు, న్యాలకంటి దత్తు, బోయిని ఎల్లన్న వైదిక పాఠశాల అర్చకులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల అధ్యక్షుడిగా జి. మల్లారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**తూప్రాన్, వెలుతురు ఆగస్టు, 11:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల శాఖ అధ్యక్ష పదవికి జి. మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ముఖ్యంగా పెన్షన్ల మంజూరి, పెంపు కోసం ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల శాఖ ఎన్నికలు సోమవారం ఆ శాఖ భవనంలో ఎన్నికల అధికారి గాలి



కుమార్, ఎన్నికల అబ్జర్ వర్ శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ల పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల అధ్యక్షులుగా జి. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఎస్.విద్యాసాగర్, ఫైనాన్స్ సెక్రెటరీ గా జి.నాగభూషణం, అసోసియేట్ ప్రెసిడెంట్ గా శంకరంపేట రాములు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా ఆర్.బిక్షపతి గౌడ్, ఉమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట గా మాజీ జెడ్పీటీసీ నాయిని అండాలమ్మ, సంయుక్త కార్యదర్శి గా ఎం.వి. మధుసూదన్ రావు, ఆర్గనైజింగ్ సెకరేటరిగా ఎన్ .ఉమారాణి, ప్రచార కార్యదర్శిగా జి.మల్లయ్య లను లాంఛనంగా యూనియన్ నియమ నిబంధనలు ప్రకారం నామినేషన్ పత్రాలు సమర్పించగా ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ దాఖలు కాగా నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గాలి కుమార్ ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జీ.మల్లారెడ్డి, ఎస్.విద్యాసాగర్, జీ.నాగభూషణం, ఎస్.రాములు, అర్.బిక్షపతి, నాయిని అండాలమ్మ, ఎం.వి.మధుసూదన్ రావు, ఎన్.ఉమారాణి, జీ. మల్లయ్య, జె. జగదయ్య, కాసుల కిష్టయ్య సార్, పి.రామకృష్ణయ్య, రఘుపతి రెడ్డి, ఎన్.ముత్యాలు, నరసింహారెడ్డి, ఎన్.గోపాల్ రెడ్డి, భీమరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- నేడు చేర్పు, మార్పులకు చివరి తేదీ...**

**- చారకొండ వ్యవసాయ అధికారి తనుజ రాజు హితవు**

**వెలుతురు, చారకొండ/కల్వకుర్తి ఆగస్టు11 :**
నూతనంగా వ్యవసా య పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 13వ తేదీ లోగా (రేపటి వరకు) రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని చారకొండ వ్యవసాయ అధికారి తనుజ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీ వరకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, 18 నుంచి 59 ఏళ్లు గల వారు అర్హులని తెలిపారు. రైతులు స్వయంగా వచ్చి, రైతు బీ మా దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. ఇప్పటికే



బీమా కలిగిన రైతులు తమ పట్టా దారు పేరు, నామినీ పేరు, పుట్టిన తేదీ ఏమైనా తప్పులేంటే, ఎవరైనా చనిపోయినా ఈ నెల 12వ తేదీ నేటి వరకు చే ర్పులు మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, నామి నీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు రైతు భీమా ఫారంను ఈ నెల 13వ తేదీలోపు రైతు వేదికలో స్వయంగా ఏఈవోలకు అందజే యలని సూచించారు. గతంలో దరఖా స్తులు చేసుకున్న రైతులు తిరిగి దరఖాస్తు చేయల్సిన అవసరం లేదన్నారు. ఈ అవ కాశాన్ని అర్హత కలిగిన ప్రతి రైతు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

# మొక్కలు నాటండి, పర్యావరణ సమతుల్యతను కాపాడండి.

- జైపూర్ ఎమ్మార్వో వనజా రెడ్డి.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**

మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని, మంచిర్యాల జిల్లా జైపూర్ ఎమ్మార్వో వనజా రెడ్డి అన్నారు. సోమవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో, ఎంపీ ఓ, శ్రీపతి బాబురావు, సిబ్బంది, అధికారులతో కలిసి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వారి వారి పుట్టినరోజు, పెళ్లిరోజు, సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి, పర్యావరణ సమతుల్యతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, ఏపీవో బి, బాలయ్య. ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణ, ఐ సి డి ఎస్, కవిత, సూపర్వైజర్ ఉదయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే మూడురోజులు భారీ వర్షాలు

**- హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ**




**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**

దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు- 40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా ఆగస్టు 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఒఃఉ హెచ్చరించింది. ఆగస్టు 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**- ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**

కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు సోమవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. సెలక్షన్ కమిటీ- చేసిన సిఫార్సుల మేరకు కొత్త బిల్లును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు. బిహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో సభలో బిల్లుపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు ప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటి చర్చా జరగకుండానే మూజువాణి ఓటుతో సభామోదం పొందింది. బిల్లు పాసైన అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. ఈ బిల్లును రాజ్యసభ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ముందుకు వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో కొత్త చట్టంగా మారి 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో లోక్‌సభలో కేంద్రం ఆదాయపు పన్ను బిల్లు, 2025ను ప్రవేశపెట్టింది. దానిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో బిల్లును సెలక్ట్ కమిటీ-కి పంపించింది. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని పార్లమెంటు సెలెక్ట్ కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెలక్ట్ కమిటీ- సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- మంత్రి వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి 66 బడ్జెట్లలో ఎన్నో సవరణలు జరిగాయి. సంక్లిష్టంగా తయారన ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త బిల్లును రూపొందించారు. సవరించిన కొత్త బిల్లు దశాబ్దాల నాటి పన్ను నిర్మాణాన్ని మరింత సులభతరం చేస్తుందని, వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, అనవసరమైన వ్యాజ్యాలను నివారించడానికి సహాయపడుతుందని బైజయంత్ పాండా అన్నారు.

# నవాబుపేట టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్..

**- మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ క్లాస్ చదివే సరస్వతీ పుత్రులందరికి సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్**

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ .....**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 11:**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను సోమవారం రోజున అందించడం జరిగిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురుశెట్టి సంపత్ తెలిపారు. నవాబుపేట ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దురుశెట్టి సంపత్ ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ



పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జి,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మండల దళిత మోర్చ అధ్యక్షుడు అయిల పాక సాగర్.మండల బీ. జే వై.ఎం కార్యదర్శి గుళ్ళ సాయి కృష్ణ. మాజీ వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్ ,గ్రామ కార్యదర్శి సంపత్,బూత్ అధ్యక్షులు ఎన్నం సంతోష్,గుళ్ళ రాజు,గుళ్ళ సంతోష్ బీ. జె. పీ నాయకులు గుళ్ళ వెంకటేశం .ఇనుగల సంపత్ రెడ్డి ,పిల్లి రమేశ్,బొల్లి శ్రీకాంత్, ఎర్రోజు సాయికృష్ణ ,బుర్ర సాయికుమార్, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్థులు. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

# కాంగ్రేస్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**- స్థానిక సమస్యలపై నిరంతర పోరుకు సిద్ధం**

**- నిరసన ర్యాలిలో మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్**



**శంకరపట్నం వెలుతురు ఆగస్టు 11:**

గత ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, మండలంలో పేరుకు పోయిన పలు సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ డిమాండ్ చేశారు. మండలంలో



వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన ఈ క్రింది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శంకరపట్నం బిజెపి మండల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికారిక ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి లు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కరీంపేట వరకు రోడ్డు వెడల్పు వెంటనే చేపట్టాలని, కన్నాపూర్, రాజాపూర్, కాచాపూర్ మరియు గద్దపాక గ్రామాల మీదుగా ఉన్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, ఎమ్మెల్యే ఎన్నికల హామీలలో భాగంగా సంవత్సరంలోపే నిర్మాణం చేపడతానన్న కన్నాపూర్ నుండి అర్కండ్ల వెళ్లే వాగు పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని, కేశవపట్నం వయా పాపయపల్లి నుండి ఎగ్లాస్ పూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ముత్తారం నుండి ఎరడపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లింగాపూర్ నుండి పోతిరెడ్డిపేట వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అసంపూర్తిగా నిర్మించిన అరుంధతి కళ్యాణమండపాన్ని రాష్ట్రప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలని, గుడాట పల్లి నుండి మెట్‌పల్లి వరకు బిటి నిర్మాణం చేపట్టాలని, అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, క్లోరినేషన్, మరియు దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయించాలని డీమాండ్ చెశారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి మానకొండూరు శాసనసభ్యులు వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేయించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో అతి త్వరలో మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి. గౌరవేని శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, అంతం రాజిరెడ్డి, ఐలయ్య. సుదగోని శ్రీనివాస్, పెసరి వీరార్జున్, నిమ్మశెట్టి సంపత్. దాసరి సంపత్, కాంతాల రాజిరెడ్డి, బొజ్జ సాయి నూనె కొండల్ రెడ్డి. బోడ చుక్కల శ్రీకాంత్.పోతునూరి రాజు, తుమ్మరాజు. గూళ్ళ రాజు. నరసయ్య. రాజేందర్, అరవింద్. శ్రీకాంత్ లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, తోట అనిల్. రవి. రాజు. సతీష్. సాగర్. శ్రీకాంత్. బిట్టు. సందీప్. తిరుపతి.నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం. వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నం.2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్ కె 6, కృష్ణ కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కె 6 లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూర్ లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎం. ఎల్. టి. 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు



అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న మినీ జాబ్మేళా

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గం?లకు మినీ జాగ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్-మంచిర్యాల సంస్థలో మంచిర్యాల ప్రాంతంలో పని చేయుటకు 20 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (పు/మ) పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు 18-35 సం।।ల వయస్సు కలిగి ఏదేని డిగ్రీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9640731731, 7702284181, 9908187894 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

**- ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**
విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యానాథ్ పాండా సారథ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్స్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

**- రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్11 ( వెలుతురు):**
చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే పక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్, హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

**- కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ**

**- బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా**



**గజ్వేల్,ఆగస్ట్11( వెలుతురు):**
కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# నులిపురుగుల నిర్మూలన దిశగా సమిష్టిగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**
నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఉప వైద్యాధికారి డా. అనిత లతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 930 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లలను పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయసు గల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ఎ. ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**
జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియా ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన- పట్టు పరిశ్రమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కృత్రిమ కొరత సృష్టించడం, యూరియాను ప్రక్క దారి పట్టించడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో చేస్తున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, అంచనా పంట దిగుబడి కంటే కొనుగోలు అధికంగా జరుగుతుందని, ఈ క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పంట సాగు, దిగుబడి సంబంధించి రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 31వ తేదీ లోగా వరి ధాన్యం సాగు ప్రారంభించాలని, సాగు ప్రారంభం కాని పక్షంలో ఇతర పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, మునగ అంతర పంట సాగుకు ఉ పాధిహామీ పథకం క్రింద గుంతలు, మొక్కలు నాటడం, నీటి సరఫరాకు సంబంధించి నగదు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం 70 ఎకరాల నుండి 300 ఎకరాలకు పెరిగిందని, అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొక్కజొన్నతో పాటు కందులు, పెసలు, మినుముల పంట సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తీర్ణంలో నమోదు చేసుకున్న విస్తీర్ణం కంటే సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పోడు భూములలో ఆయిల్పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. వరి ధాన్యం పంట కోత నవంబర్ మొదటి వారం నుండి ప్రారంభించేందుకు అనుగుణంగా సాగు చేసేలా రైతులకు వివరించాలని, తద్వారా డిసెంబర్ నెలలో అకాల వర్షాల నుండి పంటను కాపాడుకునేందుకు వీలు ఉంటుందని తెలిపారు. రైతు భీమా పథకంలో రైతుల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, రైతు భీమా లబ్దిదారులకు జాతీయ కుటుంబ సంక్షేమ పథకం క్రింద 18-50 సం॥ల వయస్సు వరకు పరిహారం వస్తున్నందున, లబ్దిదారులు సంబంధిత తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ సి.ఈ.ఓ. ఉదయ్కుమార్, సంబంధిత అధికారులు, మ్యాట్రిక్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**
మంచిర్యాల జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా ఈ నెల 13వ తేదీలోగా సిద్ధం చేయాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, బ్యాండ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, నస్పూర్ మండల తహశీల్దార్ సంయుక్త ఆధ్వర్యంలో కుర్చీల ఏర్పాటు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ-ఉద్యానవన, అటవీ, ఐ.సి.డి.ఎస్., పశుసంవర్ధక - మత్స్యశాఖ, వైద్య-ఆరోగ్య, భూభారతి, గ్రామీణాభివృద్ధి, విద్య-వయోజన విద్య, సంక్షేమశాఖలు, బ్యాంకర్స్ ఆధ్వర్యంలో సైబర్అమ్-ఆర్థిక అక్షరాస్యత సంబంధించి ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. సందేశం రూపొందించడం కొరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గం॥లలోగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్చాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపండి...

**- జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.**

**విజయవాడ,ఆగస్ట్11( వెలుతురు):**
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన ఆర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కర వేదికకు వచ్చే వినతులను అధికారులు ఎప్పటికప్పుడు లాగిన్‌లో పరిశీలించి పరిష్కరించాలన్నారు. రీఓపెన్ కేసులను కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని, గడువులోగా వినతులకు సమాదానాలు పంపాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ౦వెన్యూ శాఖకు సంబంధించి 36, పోలీస్ 20, డిఇఓ 16 విఎంసి 9, సర్వే 7 ఏపిసిపిడిసిఎల్ 5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు 4, విభిన్న ప్రతిభావంతలు 3, డిఎంహెచ్‌వో 3, డిఆర్‌డిఏ 3, పౌర సరఫరాలు 2, ఎంపిడిఓ 2, ఆర్‌ఐవో (ఇంటర్‌మీడియట్) 2, పశుసంవర్ధక, ఏపిఎస్‌డబ్ల్యు ఆర్‌ఇఐఎస్ , డిసిహెచ్‌ఎస్, డిసివో (సహకార శాఖ), జిల్లా జలవనరులు, ఎక్సైజ్ పోలీసు, మత్స్య, అటవీ, జిజిహెచ్, హౌసింగ్, పరిశ్రమలు, మైనారిటి, ఆర్‌అండ్‌బి, సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి ఒక్కొక్క ఆర్జీతో కలిపి మొత్తం 126 ఆర్జీలు స్వీకరించడం జరిగింది. ఇందులో 54 ఆర్జీలు స్వయంగాను 72 ఆర్జీలు అన్‌లైన్ ద్వారా స్వీకరించిన్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. పోసిబాబు, ఎసిపి కె. వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద నిర్మాతలతో పోలిస్తే మాకు కష్టాలు ఎక్కువే

**- మీడియా సమావేశంలో చిన్న నిర్మాత ఆవేదన**



**హైదరాబాద్,ఆగస్టు11( వెలుతురు):**
పెద్ద నిర్మాతలతో పోలిస్తే చిన్న నిర్మాతల కష్టాలు వేరని ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ పేర్కొన్నారు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచడంపై అభిప్రాయం వ్యక్తం చేశారు. సినీ కార్మికులకు 30 శాతం వేతనం పెంపు డిమాండ్‌పై టాలీవుడ్‌లో కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలువురు చిన్న నిర్మాతలు మీడియా సమావేశంలో పాల్గొని, తమ కష్టాలు వివరించారు. వంశీ నందిపాటి, బెన్నీ, అనురాగ్, చైతన్య, రాజేశ్ దండా, మధుర శ్రీధర్, శరత్ చంద్ర, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు ఎస్కేఎన్ మాట్లాడుతూ.. సినీ కార్మికులు 30 శాతం వేతనం పెంపు కోరుతున్నారు. మరి, థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? అలా చేస్తే 30 శాతం, 40 శాతం కాదు 50 శాతం పెంచుతాం. ఆర్థికంగా నిర్మాతలకు చాలా సమస్యలుంటాయి. 2022లో.. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఒప్పందం మేరకు.. 25 శాతం తగ్గించి ఇవ్వమని చిన్న నిర్మాతలకు ఫెడరేషన్ చెప్పింది. కానీ, ఆ రూల్‌ను యూనియన్లు పాటించట్లేదు. ప్రస్తుతం సినీ వ్యాపారం బాగోలేదు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచి ఇవ్వాలంటే కష్టం. మేం పాన్ ఇండియా స్థాయి సినిమాలు నిర్మించడం లేదు. టికెట్ ధరల పెంపులాంటివి చిన్న నిర్మాతలకు వర్తించవు. మా కష్టాలు వేరని ఆవేదన వ్యక్తం చేశారు.

## పెద్దమనసు చాటుకున్న మంత్రి పెమ్మసాని

**- వృద్ధుడిని సొంత వాహనంలో ఆస్పత్రికి తరలింపు**



**గుంటూరు,ఆగస్టు11(వెలుతురు):**
కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురై అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని తన కాన్వాయ్‌లోని వాహనంలో ఆస్పత్రికి తరలించారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు మీదుగా పెమ్మసాని కాన్వాయ్ మంగళగిరి వైపు వెళ్తుండగా.. రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని గుర్తించారు. వెంటనే కారు దిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న వృద్ధుడి వద్దకు వెళ్లారు. ఘటన వివరాలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. చిన్న వడ్లపూడికి చెందిన యేళ్ల వెంకటేశ్వరరావు అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఓ లారీ ఢీకొట్టడంతో ఆయన చేయికి తీవ్ర గాయమైంది. గాయపడ్డ వృద్ధుడి చేతికి పెమ్మసాని కట్టు- కట్టారు. అనంతరం కాన్వాయ్‌లోని వాహనంలో ఆ వృద్ధుడిని చికిత్స నిమిత్తం మంగళగిరిలోని ఆస్పత్రికి తరలించారు.

## హోంమంత్రితో అగ్నిమాపకశాఖ డిజి భేటీ



**అమరావతి,ఆగస్ట్11( వెలుతురు):**
రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డీజీగా అదనపు బాధ్యతలు తీసుకున్న పి.వెంకటరమణ గారు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించడం జరిగింది.

## మంత్రి కొండా సురేఖ ఇంటి ముట్టడి

**హనుమకొండ,ఆగస్ట్11( వెలుతురు):**
హనుమకొండలోని రామ్‌నగర్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంత్రి ఇంటిని ముట్టడించారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మంత్రి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా సుబేదారి పోలీసులు వారిని అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## ఔటర్‌పై వాహనం ఢీకొని ముగ్గురు కార్మికుల మృతి

**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకుంది. ఔటర్‌పై పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. మృతులు ఒడిశాకు చెందిన నారాయ(28), చెక్‌మోహన్(24), జైరామ్(32)గా గుర్తించారు. గాజువాక నుంచి సెల్‌ఫోన్ టవర్ సామగ్రితో వాహనం షామీర్‌పేట్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. వాహనం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు

**- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**కడప,ఆగస్ట్11( వెలుతురు):**
వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తిచేశారు. మంగళవారం ఎన్నికలు నిర్వహించనున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయాల్లో ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అధికారులు అందజేశారు. ఈ రెండు జడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీపడుతున్నారు. పులివెందుల జడ్పీటీసీ స్థానం పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో 10,600 మంది.. ఒంటిమిట్ట పరిధిలోని 30 పోలింగ్ కేంద్రాల్లో 24వేల మంది ఓటర్లు తమ ఓటు-హక్కు వినియోగించుకోనున్నారు. రెండు మండలాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు- చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దు, జిల్లా సరిహద్దులో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు- చేశారు. పులివెందులలో బందోబస్తును కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

**- ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది**

**- ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు**

**- హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**
రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రిందించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

## కాగ్ త్రైమాసిక నివేదిక

**- ఆదాయం తగ్గడంపై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీ-ల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల



మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

**- బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర**

**- ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు**



**కరీంనగర్,ఆగస్ట్11( వెలుతురు):**
బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు- చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు- కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శిం చారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ఓ చేర్చడమే ఏ-కై-క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని విమర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మా త్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ వకులాభరణం కష్ణమోహన్, జెడ్‌పి మాజీ ఛైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్‌లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనరగర్ జిల్లా కేంద్రంలోని బిసి కదనభేరి సభ స్థలమైన మహాత్మాజ్యోతిబాపులే మైదానాన్ని నేతలు పరిశీలించారు.

# జిల్లాల పేర్లు..సరిహద్దుల మార్పు

**- త్వరలోనే మంత్రుల కమిటీ చర్చ**

**- అభ్యంతరాలు మంత్రుల కమిటీ స్వీకరణ**

**- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**




**అమరావతి,ఆగస్ట్11( వెలుతురు):**
ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన మంత్రుల కమిటీ భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు- మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు- తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు- చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు- మరో ఆరుగురి మంత్రుల బృందంతో మంత్రుల కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని గుర్తు చేశారు. కమిటీ- ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు- పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు- మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

## సమస్యలపై కలిసి చర్చించుకోవాలి

**- సినీ పరిశ్రమకు మంత్రి కందుల సూచన**

**అమరావతి,ఆగస్ట్11( వెలుతురు):**
సినీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వ పాత్ర ఉండదని, ఇది ఫిల్మ్ ఛాంబర్‌కు సంబంధించిన వ్యవహారమని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టత ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు సోమవారంమంత్రి కందుల దుర్గేశ్‌తో సమావేశం అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఏపీ సచివాలయంలో ఈ భేటీ- జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి నిర్మాతల అభిప్రాయాలు తీసుకెళ్తామని తెలిపారు. ఫిలిం ఛాంబర్, ఫెడరేషన్ మధ్య చర్చల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తోందని వెల్లడించారు. ఏపీలో సినీ పరిశ్రమ స్థిరపడాలనేది తమ అభిప్రాయమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. వచ్చే నెలలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కావాలని నిర్మాతలు కోరారు. త్వరలో ఏర్పాటు- చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి పలు కీలక విషయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రధానంగా చర్చించారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని మంత్రి కందుల మాటిచ్చారు. ఏపీలో ఉన్న టాలెంట్‌ను ఉపయోగించుకోవాలని కోరారు మంత్రి కందుల దుర్గేష్. ఒక ప్రత్యేక పాలసీ ఉండాలని దిశానిర్దేశర చేశారు. త్వరలో ప్రభుత్వంతో సినీ ప్రముఖులు ప్రత్యేక చర్చలు జరపాలని మార్గనిర్దేశర చేశారు. సీఎం చంద్రబాబు. డిప్యూటీ- సీఎం అపాయింట్‌మెంట్ తర్వాత ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై మరింత స్పష్టత రానుంది.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# సినీ ప్రేక్షకులక ఇక పండగే

## సందడి చేయనున్న కూలీ, వార్-2

సినీ ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. మరో మూడు రోజుల్లో రెండు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇందులో ఒకటి సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న కూలీ సినిమా కాగా.. మరోకటి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న వార్ 2. ఈ రెండు సినిమాలు ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. విడుదలకు ఇంకా మూడు రోజులే ఉండడంతో భారీ ఎత్తున్న ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఒకవైపు కూలీ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించనుండటం.. నాగర్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, వంటి అగ్ర తారలు నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే వార్ 2 సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించటం.. ఎన్టీఆర్ కూడా ఈ ఫ్రాంచైజీలో భాగం కావడంతో అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ వీకెండ్ ఈ రెండు చిత్రాలే కాకుండా ఓటీటీలో కూడా పలు సినిమాలు సందడి చేయబోతున్నాయి.







# సత్యదేవ్ కథానాకుడిగా ఆర్‌బి వర్కింగ్ టైటిల్

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వెంకటేశ్ మహా. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాల అనంతరం వెంకటేశ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ –టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నట్లు– సమాచారం. ఈ సినిమా –టైటిల్‌తో పాటు– ఫస్ట్ లుక్‌ని మంగళవారం గంటలకు విడుదల చేయబోతున్నట్లు– చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.




# సుధీర్ బాబు..నిలిఖల్ సినిమాలు

## ఇద్దరికీ పరీక్ష పెట్టనున్న జటాధర, స్వయంభు

ఒక్కోసారి కథ కాదు టైటిల్ లోనే పవర్ కనిపిస్తుంది. ఆడియన్స్ ను ముందు థియేటర్ కి రప్పించేవి –టైటిల్సే. అలాంటి ఓ మంచి టైటిలే జటాధర... ఒక పవిత్రమైన శబ్దం. శివుడి రూపం. శాంతంగా కనిపించినా శత్రువుల మీద శివతాండవం చేస్తాడు. ఇప్పుడు అదే ఫార్ములాతో సుధీర్ బాబు మళ్లీ వచ్చాడు! మాస్ హిట్ కోసం ఎదురు చూస్తున్న సుధీర్ బాబుకు ఈ సినిమా మంచి హిట్ అవుతుందని ఫీలవుతున్నారు ఆయన ఫ్యాన్స్. తెలుగు, హిందీ రెండు భాషల్లో రానున్న ఈ సినిమాలో సోనాక్షి సిన్హా హీరోయిన్. భాగీతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సుధీర్ బాబు ఈసారి ఎపిక్ వార్ జటాధర తో ఎలాంటి హైప్ క్రియేట్ చేసుకుంటాడో చూడాలి...ఈసారి హిట్ కొడితే తెలుగులో ఆయన కెరీర్‌లో టర్నింగ్ పాయింటే అవ్వాలని, ఫెయిల్యూర్స్ ని ఎరేజ్ చేసే ఎపిక్ వార్ జటాధర కావాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇక నిఖిల్ కార్తికేయ 2 వంటి భక్తి , మిస్టరీ, యాక్షన్ థ్రిల్లర్ తో పాన్ ఇండియా విజయం అందుకున్నాడు. ఇప్పుడు అదే షేడ్స్ తో 'స్వయంభు' వస్తోంది. స్వయంభు లో మహాభారతం టచ్, హీరో లుక్‌లో వారియర్ వైబ్రేషన్, విజువల్స్‌లో ఓ ఎపిక్ వార్ ఫీల్ కనిపిస్తోంది.




మోషన్ పోస్టర్ , ఓపెనింగ్ గ్లింప్స్ గ్రాండియర్ లుక్ లో కనిపిస్తున్నాయి. ఫుల్ క్లాస్ ఎండ్ మాస్ అప్పీల్ తో ఈ సినిమా రాబోతున్నట్టు కనిపిస్తోంది. డైరెక్టర్ భరత్ క్రిష్ణమాచారి విజువల్ స్కేల్ కు ప్రాధాన్యం ఇస్తున్నాడు. బాహుబలి, ట్రిపుల్ లాంటి విజువల్ వండర్స్ కి రూపం ఇచ్చిన సెంథిల్ కుమార్ స్వయంభుకి సినిమాటోగ్రాఫర్ గా చేస్తున్నాడు. నిఖిల్ సరసన సంయుక్త మీనన్ నటిస్తోంది. దాంతో స్వయంభు మీద భారీ ఆశలే పెట్టుకున్నాడు నిఖిల్. ఇద్దరి యంగ్ హీరోలకు ఇప్పుడు హిట్ అనేది చాలా కీలకం.




# వందకోట్ల క్లబ్‌లో చేరిన కింగ్‌డమ్

కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహారించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు– మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గొవిందం(రూ.130 కోట్లు–) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.




# బాఘీ-4 టీజర్ విడుదల

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బాఘీ 4'. ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియావాలా కథ, స్క్రీన్‌ప్లేను అందించడంతో పాటు– నిర్మాతగా వ్యవహారించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'బాఘీ' ఫ్రాంఛైజీలో రాబోతున్న నాలుగో చిత్రమిది. ఇందులో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తుండగా.. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు ముఖ్య పాత్రల్లో నటించారు.




# సినిమా వేరు..వ్యక్తిగత జీవితం వేరు: రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చింది.




# మాస్ జాతర టీజర్ విడుదల

కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.



# బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

**- ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా**




**గాంధీనగర్,ఆగస్ట్11( వెలుతురు):**
బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు-ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష

**- కేవలం పురుషులకే అన్న నిబంధనపై ఆగ్రహం**

**- తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు**



**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**
భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. కేవలం పురుషులకే వీటిని రిజర్వ్ చేయడాన్ని సుప్రీం తప్పు పట్టింది. ప్రస్తుత విధానాన్ని అమలు చేయకూడదని తేల్చి చెప్పింది. మహిళలపై పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ అంశంపై తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం.. ఆర్మీ ఉన్నతాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ విభాగంలో పురుషులకు 6.. మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయం. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమే. అంతేగానీ, ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది. మహిళలపై పరిమితి పెట్టి.. ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయడం సమంజసం కాదని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఇలాంటి విధానాలను అనుసరిస్తే ఏ దేశం భద్రంగా ఉండబోదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎంపిక పక్రియలో భాగంగా స్త్రీ, పురుష అభ్యర్థుల మెరిట్ జాబితాను బహిర్గతం చేయాలని సూచించింది.

## తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు: ఎమ్మెల్యే

**హైదరాబాద్,ఆగస్టు11( వెలుతురు):**
తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.

## గర్భిణిని మోసుకెళ్లిన భర్త

- మార్గమధ్యంలోనే ప్రసవం

**సంగారెడ్డి,ఆగస్టు11( వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా నాగలగిద్ద మండలం మున్యా నాయక్ తండాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తండాకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గర్భిణి ఆసుపత్రికి నడుచుకుంటూ వెళుతూ.. మార్గమధ్యలో ప్రసవించింది. మున్యా తండాకు చెందిన కౌశిబాయి అనే మహిళ పురిటి నొప్పులతో ఇబ్బంది పడింది. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. తండా వరకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలోనే అంబులెన్స్‌ను నిలిపేశారు. ఆ పరిస్థితుల్లో ఆశా వర్కర్, కుటుంబ సభ్యుల సహాయంతో కౌశిబాయి భర్త ఆమెను తన భుజంపై మోస్తూ అంబులెన్స్ వరకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# కృష్ణా పరివాహకంలో భారీ వర్షాలు

**- జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు**



**హైదరాబాద్,ఆగస్ట్11( వెలుతురు):**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. వరద చేరుకోవడంతో పలు ప్రాజెక్ట్‌ల గేట్లు- తెరిచారు. నాగార్జునసాగర్, హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, తుంగభద్ర డ్యామ్, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ జలాశయాల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది. హిమాయత్ సాగర్‌కు వరద నీరు మళ్లీ పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిమాయత్ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. వరద నీరు పెరగడంతో రెండో గేట్‌ను మూడు ఫీట్ల మేర ఎత్తారు. ఇప్పటి వరకు ఒక్క గేటు- మాత్రమే అధికారులు తెరిచి నీటిని విడుదల చేశారు. హుస్సేన్ సాగర్ డేంజర్ బెల్స్ మోగిస్తుండటంతో ప్రమాద కరస్థాయిలో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు చేరుకుంది. హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటింది. ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారా హిల్స్, బుల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద వస్తోంది. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని అధికారులు మూసీలోకి వదులుతున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీవహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. తిరిగి క్ష సర్వీస్ రోడ్డును అధికారులు మూసివేశారు. వరద ప్రవాహంతో రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్ వైపు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మూసీ పరీవాహక ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

**- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు**

**- తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు**

**- ఢిల్లీ అధికారులకు సుప్రీకోర్టు కీలక ఆదేశాలు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్11( వెలుతురు):**
దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దీవాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దీవాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

**- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

**- ఐటి కార్డు చూపి నిర్దేశిత బస్సుల్లో ప్రయాణం**


**- ఆస్గ 15 నుంచి ప్రాంభం కానున్న పథకం**




**అమరావతి,ఆగస్టు11( వెలుతురు):**
సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ఒక్కో హామీని అమలు చేస్తూ వస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందుబాటు-లోకి రానుంది... ఇక, స్త్రీ శక్తి స్కీమ్ ఆగస్టు 15 నుంచి ప్రారంభంపై ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు. అల్ట్రా పల్లె వెలుగు... సిటీ- ఆర్డినరీ.. మెట్రో.. ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణం చెయ్యచ్చు. ఆంధ్రప్రదేశ్ నివాసులైన మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు - ఐడీ ప్రూఫ్‌తో ఉచిత ప్రయాణానికి అర్హులు.. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు ఈ స్కీమ వర్తించదు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసీ బస్సులకు ఈ స్కీమ్ నుంచి మినహాయింపు ఇచ్చారు.. స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు- ప్రభుత్వం వెల్లడించింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నారు.. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.. అర్హులైన ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు- జారీ చేయనుండగా.. ఆ ఖర్చును ఆర్టీసికి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుంది ... రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.. రాష్ట్రం వ్యాప్తంగా 8,459 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం కేటాయించారు. ఏడాదికి ఈ పథకం అమలు వలన కోసం రూ.1,950 కోట్లు- కేటాయించ నుంది ప్రభుత్వం.. ఇక, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు.. కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చించి.. అమోదం తెలిపారు.. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు- మొదలు అయ్యాయి.. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు.. గుర్తింపు కార్డు మాత్రం ప్రయాణ సమయంలో చూపించాలి.. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్ కార్డు.. పాన్ కార్డు కొన్ని గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటు-ందని స్పష్టం చేశారు.. ఈ పథకం అమలు కోసం మొత్తం ఏపీఎస్ ఆర్టీసీకి 11,500 బస్సులు ఉండగా.. 8,459 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది.. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.. ఈ ఏడాదికి ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,950 కోట్లు- నిధులు ఖర్చు చేయనుంది.. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కొత్తగా 700 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసింది.. వచ్చే రెండేళ్లలో మరో 1400 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.. అలాగే అవసరమైన సిబ్బందిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇప్పటి వరకు పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంపై ఉత్తర్వులు జారీ చేసింది..

## బాబుకు కరెంట్ షాక్ ఖాయం

**- స్మార్ట్ మీటర్లపై నారాయణ విమర్శలు**



**తిరుపతి,ఆగస్టు11( వెలుతురు):**
గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన చంద్రబాబుకు గట్టి షాక్ తగిలింది.. ఆ తర్వాత ఆయన ఓటమి పాలయ్యారు.. అయితే, మరోసారి చంద్రబాబుకు కరెంట్ షాక్ కొట్టడం ఖాయం అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. విద్యుత్ మీటర్ల పై ఫైర్ అయ్యారు.. డబుల్ ఇంజన్ గవర్నమెంట్ వచ్చినా పాత వైసీపీ ప్రభుత్వం విధానాలే అవలంభిస్తుందని విమర్శించారు.. స్మార్ట్ మీటర్లు బిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది.. అదానీ కంపెనీతో పాటు-గా మరో మూడు కంపెనీలకు దేశ వ్యాప్తంగా విద్యుత్ సంస్థను అప్పగించారు .. స్మార్ట్ మీటర్లు.. ప్రజల మెడకు ఉరితాడు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 63 కేవీ 1 లక్ష 6 వేలకు విక్రయించాల్సి ఉంటే.. ఆ కంపెనీ 2 లక్షలకు విక్రయిస్తుందని దుయ్యబట్టారు నారాయ.. ఇలా ప్రతి వాటిపై భారీగా రేట్లు- పెట్టి రైతులపై పెను భారం మోపుతున్నారని మండిపడ్డారు.. విద్యుత్ సంస్కరణలు తెస్తే ఒకసారి చంద్రబాబుకు షాక్ తగిలింది.. మళ్లీ ఇప్పుడు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.. మళ్లీ చంద్రబాబుకు కరెంటు- షాక్ కొట్టడం ఖాయం అని హెచ్చరించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com